516) సామంతం

ప॥ నీచేతిలోనివారము నీవారము। యేచి నీకే చేత మొక్కే మిదియే మావ్రతము ॥

చ॥ ఇన్నిటా బూర్ణుడవు నీ వెరుగనియర్థమేది। విన్నపము నే జేసేవిధమేది।
మన్నించిననీమన్ననే మహిమలో మాబ్రదుకెల్ల। వున్నతి మీదాసిననే దొక్కటే మావ్రతము ॥

చ॥ ఘనదేవుడవు నీకు గడమలు మరియేవి। గొనకొని నే నిన్ను గొసరేదేమి ॥
పొనుగక యేలితివి పుట్టినమాపుట్టుగెల్ల। ననిచి నిన్ను నమ్మిననమ్మికే మావ్రతము ॥

చ॥ శ్రీవేంకటేశుడ నీవు చిత్తగించినది యేది। భావించి నే బొందిన భాగ్య మేది।
యేవల మాపరవారా లింతయు నీ కెక్కినది। ఆవటించి నే నీశరణన్న దే మాత్రము ॥